క్లుప్తంగా

సీఐగా సైదులు



కోస్గి: స్థానిక సీఐగా పని చేసిన దస్రు నాయక్ ఐజీ కార్యాలయానికి బదిలీ కావడంతో హైదరాబాద్ సీఐడీ విభాగంలో సీఐగా పనిచేస్తున్న సైదులు బదిలీపై వచ్చి కోస్గి సీఐగా సోమవారం బాధ్యతలు తీసుకున్నారు. జిల్లా కేంద్రంలో ఎస్పీని కలిసి విధుల్లో చేరారు. పట్టణంలోని అన్నివర్గాల ప్రజలు, నాయకులు, అధికారులతో కలిసి శాంతిభద్రతల పరిరక్షణకు కృషి చేస్తానని విలేకరులకు తెలిపారు.

నేడు ఉచిత కంటి వైద్యశిబిరం

మరికల్: యువక మండలితో పాటు సక్షమ్ తెలంగాణ ఆధ్వర్యంలో మండలంలోని యువక మండలి భవనం వద్ద ఉచిత కంటి వైద్యశిబిరం నిర్వహిస్తున్నట్లు సభ్యులు శ్రీకాంత్‌రెడ్డి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా అంధత్వ నివారణ సంస్థ సహకారంతో పుష్పగిరి కంటి ఆస్పత్రి వైద్యులచే పరీక్షలు చేయించనున్నట్లు తెలిపారు. కంటి సమస్య ఉన్నవారు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

బాలల హక్కులపై అవగాహన



ఊట్కూరు: మండలంలోని బీరప్ప వీరలింగేశ్వర ఆలయ ప్రాంగణంలో బాలలహక్కులపై సోమవారం అవగాహన నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా బాలల పరిరక్షణ అధికారి తిరుపతయ్య మాట్లాడుతూ.. బాల్యవివాహాలను ఎవరూ ప్రోత్సహించొద్దని, బాలకార్మికులను పనిలో పెట్టుకోవద్దని వారు సూచించారు. కార్యక్రమంలో సిబ్బంది నర్సింహులు, సుజాత, శ్రవన్, కుర్వ కులస్తులు రామకిష్టప్ప, గోవిందప్ప, ఆశప్ప, రామప్ప పాల్గొన్నారు.

కందుల కొనుగోలు కేంద్రం ప్రారంభం

కోస్గి రూరల్: ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం, టీజీ మార్క్‌ఫెడ్ ఆధ్వర్యంలో కందుల కొనుగోలు కేంద్రాన్ని పీఏసీఎస్ కార్యాలయంలో డీసీసీబీ డైరెక్టర్ తూము బీంరెడ్డి, వైస్‌చైర్మన్ వేణుగోపాల్ సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ప్రభుత్వం క్వింటాల్‌కు రూ. 7500 చెల్లిస్తుందన్నారు. రైతులు మండల వ్యవసాయాధికారిని సంప్రదించాలని కోరారు.

ఘనంగా విద్యుత్ బల్బు దినోత్సవం



మరికల్: మండల ఎలక్ట్రీషన్ సంఘం ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా విద్యుత్ బల్బు దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా బల్బును కనుగొన్న థామస్ అల్వా ఎడిషన్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు రాజేశ్వర్‌రెడ్డి, శ్రీనివాస్, రవికుమార్‌గౌడ్, సూరరి, ప్రవీణ్‌కుమార్, రఘునాథ్‌రెడ్డి పాల్గొన్నారు.

దప్పుదళం కమిటీ ఎన్నిక

కోస్గి రూరల్: ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకుడు మంద కృష్ణ మాదిగ ఆదేశాల మేరకు గుండుమాల్ మండలంలోని బలుబద్రాయపల్లిలో సోమవారం దప్పుదళం కమిటీ ఎన్నిక చేపట్టినట్లు జిల్లా అధ్యక్షుడు దప్పుస్వామి అన్నారు. అధ్యక్షుడిగా సాయికుమార్, ప్రధాన కార్యదర్శి సీత చెన్నయ్య, ఉపాధ్యక్షులు హన్మంతు, లక్ష్మణ్, పవన్‌కల్యాణ్, చెన్నప్ప, ప్రచార కార్యదర్శి శ్రీనివాస్ ఎన్నికైనట్లు తెలిపారు.

కర్నిని మండలం చేయాలని వినతి

మక్తల్: మండలంలోని కర్ని గ్రామాన్ని మండల కేంద్రంగా ఏర్పాటు చేయాలని కోరుతూ.. గ్రామస్తులు కలెక్టర్ సిక్తా పట్నాయక్‌కు సోమవారం వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

గ్రూప్- 4కు ఎంపికైన పేద విద్యార్థిని

నర్వ: మండలంలోని కల్వాల్‌కు చెందిన ఓ పేద కుటుంబంలోని విద్యార్థిని కష్టపడి చదివి గ్రూప్-4లో ఉద్యోగం సాధించింది. గ్రామానికి చెందిన బుగుల కురుమయ్య, బాలమ్మ కూతురు నాగేంద్రమ్మ పేదరికంలో ఉన్నప్పటికీ కష్టపడుతూ.. కూతురును బాగా చదివించారు. ఎంబీఏ వరకు చదివిన ఆమె ఇటీవల విడుదలైన గ్రూప్-4 ఫలితాల్లో జీహెచ్ఎంసీలో జూనియర్ అసిస్టెంట్ ఉద్యోగానికి ఎంపికైంది. ఉద్యోగం సాధించడంపై గ్రామస్తులు ఆమెను అభినందించారు.

7 తరగతులు.. ఒక్క ఉపాధ్యాయుడు

- కొల్లూరు పాఠశాలలో 83 మంది విద్యార్థులు
- ఇద్దరు బదిలీపై.. ఒకరు మెటర్నిటీ సెలవులో
- చదువులో వెనకబడిపోతున్నారని తల్లిదండ్రుల ఆందోళన



ఉపాధ్యాయుడు లేకపోవడంతో చదువుకుంటున్న విద్యార్థులు



కొల్లూరు పాఠశాలలో ఉపాధ్యాయుడు లేక తరగతి గదిలో విద్యార్థులు ఇలా..

ఊట్కూర్: ప్రభుత్వ పాఠశాలలో పేద విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించాలన్న ప్రభుత్వం ఆశయం.. ఉపాధ్యాయుల కొరత వల్ల నీరు గారుతుంది. మండలంలోని కొల్లూర్ ప్రాథమిక పాఠశాలలో 83 మంది విద్యార్థులకు ఒకే ఉపాధ్యాయుడు విధులు నిర్వహిస్తుండడంతో విద్యార్థులకు నాణ్యమైన విద్య అందడం లేదని తల్లిదండ్రులు వాపోతున్నారు. కంప్యూటర్ యుగంలో చదువులో పోటీతత్వం పెరిగిపోయిందని, ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలల్లో చదువు అందిస్తామని అధికారులు ఓ వైపు చెబుతున్న రెండు నెలలుగా ఒకే ఉపాధ్యాయుడితో పాఠశాల కొనసాగుతుందని తల్లిదండ్రులు ఆరోపిస్తున్నారు. ఈ విషయమై పలు మార్లు ఉన్నతాధికారులకు తెలిపినా పట్టించుకోవడం లేదని ఆరోపిస్తున్నారు. 7 తరగతులకు ఒకే ఉపాధ్యాయుడు చదువును అందిస్తున్నాడని తల్లిదండ్రులు వాపోతున్నారు. ఉన్నతాధికారులు స్పందించి వెంటనే ఉపాధ్యాయుల కొరత తీర్చాలని తల్లిదండ్రులు, గ్రామస్తులు కోరుతున్నారు.

పాఠశాలలో ఇలా..

1వ తరగతిలో 15, 2వ తరగతిలో 13, 3వ తరగతిలో 12, 4వ తరగతిలో 17, 5వ తరగతిలో 9, 6వ తరగతిలో 12, 7వ తరగతిలో 5మంది విద్యార్థులు చదువుతున్నారు. గతంలో నలుగురు ఉపాధ్యాయులు విధులు నిర్వహించేవారు. గత ఏడాది అక్టోబర్‌లో నలుగురు ఉపాధ్యాయులు బదిలీపై వెళ్లారు. ఇక్కడికి ఒక ఉపాధ్యాయురాలు బదిలీపై రాగా, ఒక ఉపాధ్యాయుడు కొత్తగా ఉద్యోగంలో చేరాడు. కాగా గత 2 నెలలుగా మహిళ ఉపాధ్యాయురాలు మెటర్నటి సెలవులో ఉన్నారు. దీంతో 7 తరగతులకు ఒకే ఉపాధ్యాయుడు విద్యనందిస్తున్నాడు.

చదువులో వెనుకబడిపోతున్నాం



పాఠశాలలో ఒకే ఉపాధ్యాయుడు ఉండడంతో సరియైన చదువు కొనసాగడంలేదు. పాఠాలు బోధించే వారు లేక చదువులో వెనుకబడిపోతున్నాం. పాఠశాలలో ఆటలు ఆడివెళ్లే పరిస్థితి నెలకొంది. వెంటనే కొత్త ఉపాధ్యాయులను నియమించాలి.

– నవీన్, ఆరో తరగతి, ప్రాథమికోన్నత పాఠశాల, కొల్లూర్

ఉపాధ్యాయులను నియమించాలి..



పాఠశాలలో 4 గురు ఉపాధ్యాయులకు ఒక్క ఉపాధ్యాయుడు మాత్రమే విధులు నిర్వహిస్తున్నాడు. దీంతో విద్యార్థులకు నాణ్యమైన విద్య అందడం లేదు. పేద విద్యార్థులు చదువులో వెనుకపడిపోతున్నారు. అధికారులకు తెలిపిన పట్టించుకోవడం లేదు. ఉన్నతాధికారులు స్పందించి వెంటనే ఉపాధ్యాయులను నియమించాలి.

– తిమ్మప్ప, కొల్లూర్

డిప్యూటేషన్‌పై పంపిస్తాం..

పాఠశాలలో ఉపాధ్యాయులు బదిలీపై వెళ్లడంతో ఇద్దరు ఉపాధ్యాయులు ఉన్నారు. వారిలో ఒక ఉపాధ్యాయురాలు మెటర్నటి సెలవుపై వెళ్లారు. గత రెండు నెలలుగా ఒకే ఉపాధ్యాయుడితో కొనసాగుతుంది. జిల్లా విద్యాధికారి దృష్టికి తీసుకెళ్లి డిప్యూటేషన్‌పై ఉపాధ్యాయును నియమించేందుకు కృషిచేస్తా.

– రాంచంద్రాచారి, ఎంఈఓ, ఊట్కూర్

విద్యార్థులకు రోబోటిక్స్‌పై అవగాహన



దామరగిద్దలో విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న ఉపాధ్యాయులు



రోబోటిక్స్ శిక్షణను ప్రారంభిస్తున్న సిబ్బంది

నారాయణ పేట ఎడ్యుకేషన్: విద్యార్థులలో సృజనాత్మకత పెంపొందించి సాంకేతికపై అవగాహన కల్పించడం లక్ష్యంగా సోహం అకాడమీ ఆధ్వర్యంలో రోబోటిక్స్ ఇన్ అకాడెమిక్స్ జిల్లాలోని ఆరు ప్రభుత్వ పాఠశాలలో విజయవంతంగా నిర్వహించారు. జిల్లాలో ఇప్పటివరకు మొత్తం 12 పాఠశాలలో రోబోటిక్స్ శిక్షణ పూర్తయింది. పాఠశాలలో రోబోటిక్స్ శిక్షణను నిర్వహించడంలో స్ఫూర్తి డిగ్రీ కళాశాల విద్యార్థులు, హైదరాబాద్ కళాశాల ట్రైనర్లు కీలక పాత్ర పోషించారు. కార్యక్రమంలో భాగంగా 782కు పైగా మంది విద్యార్థులు రోబోటిక్స్ సూత్రాలు నేర్చుకున్నారు. కార్యక్రమంలో సీఎంఓ చింతలపూడి రాజేంద్రకుమార్, ఏఎస్ఓ శ్రీనివాస్, డీఎస్ఓ భానుప్రకాష్ పాల్గొన్నారు.

మొగుల్ మడ్కలో..

దామరగిద్ద: మండలంలోని మొగుల్‌మడ్క జెడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థులకు సోహం అకాడమి హైదరాబాద్ వారు రోబోటిక్స్ మాడ్యూల్‌పై అవగాహన కల్పించారు. ముగింపు కార్యక్రమంలో జీహెచ్ఎం కృష్ణారెడ్డి పాల్గొని మాట్లాడారు. రోబోటిక్స్ పనిచేయు విధానం, వాటి తయారిలో ఉపయోగించే సెన్సార్‌లు వంటి వాటిపై విద్యార్థులకు వివరించారు. కార్యక్రమంలో పాఠశాల ఇన్‌చార్జి ఉపాధ్యాయులు శ్రీధర్, భాగ్యమ్మ, నవ్యశ్రీ, అంజిలయ్య, ప్రకాష్, మోహన్‌రెడ్డి, వెంకట్‌నాయక్ పాల్గొన్నారు.

పెదిరిపాడ్ పాఠశాలలో..

మద్దూరు: మండలంలోని పెదిరిపాడ్ జెడ్పీహెచ్ఎస్ పాఠశాలలో విద్యార్థులకు సోమవారం 'రోబోటిక్స్ శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ పాఠశాలలోని 7నుంచి 9వ తరగతి చదువుతున్న 123మంది విద్యార్థులకు రోబోటిక్స్ ప్రాథమిక సూత్రాలను నేర్పారు. ఈ శిక్షణకు సీఎంఓ చింతపూడి రాజేంద్రకుమార్, డీఎస్ఓ భానుప్రకాష్ పాఠశాలను సందర్శించారు. అనంతరం పాఠశాలకు రోబోటిక్స్ కిట్స్‌ను అందజేశారు.

రేపటి నుంచి యోగా శిబిరం

నారాయణపేట రూరల్: పట్టణంలోని సిటిజెన్ క్లబ్ ఆవరణలో బుధ, గురువారం రెండు రోజులపాటు సూర్య నమస్కారాల యోగా శిబిరం నిర్వహిస్తున్నట్లు పతాంజలి యోగాసమితి జిల్లా అధ్యక్షుడు సురేష్ తెలిపారు. పట్టణంలోని యువతి, యువకులు, మహిళలు పాల్గొనాలని, సూర్య నమస్కారాల సాధనలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన వారికి ప్రత్యేక బహుమతి ఇస్తున్నట్లు తెలిపారు

క్యాలెండర్ ఆవిష్కరణ



కృష్ణా: మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో సోమవారం జ్యోతిరావ్ పూలే బీసీ సంఘం క్యాలెండర్‌ను తహసీల్దార్ వెంకటేష్ ఆ సంఘం నాయకుల ఆధ్వర్యంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బడుగు, బలహీన వర్గాల అభివృద్ధే ధ్యేయంగా తమ సంఘం పనిచేస్తుందన్నారు. కార్యక్రమంలో నాయకులు ఆంజనేయులు, జకారియా, శ్రావణ్‌కుమార్, భీమేష్, దేవప్ప తదితరులు పాల్గొన్నారు.

తహసీల్దార్‌కు సన్మానం



దామరగిద్ద: బీజేపీ మండల అధ్యక్షుడు సంజీవగౌడ్ ఆధ్వర్యంలో నాయకులు సోమవారం ఇటీవల బాధ్యతలు చేపట్టిన తహసీల్దార్ దయాకర్‌రెడ్డిని మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించారు. ఈ మేరకు.. మండలంలోని వివిధ గ్రామాల్లో పెండింగ్‌లో ఉన్న భూ సమస్యలను పరిష్కరించాలని వారు కోరారు. నాయకులు గోపాల్ రావ్, అంజయ్యగౌడ్, దళిత మోర్చా అధ్యక్షుడు సాయిలు, అబ్దుల్ నబీ, నారాయణ, వీరప్ప, వెంకట్రాములుగౌడ్ పాల్గొన్నారు.

ఎంపీడీఓకు సన్మానం



నర్వ: ఉత్తమ ఎంపీడీఓగా ఆదివారం జరిగిన ఘణతంత్ర వేడుకల్లో ప్రశంసాపత్రం అందుకున్న ఎంపీడీఓ శ్రీనివాసులును సోమవారం ఎంపీడీఓ కార్యాలయంలో సిబ్బంది సత్కరించారు. సీనియర్ అసిస్టెంట్ బాలాజీ గౌడ్, ఎంపీఓ రాఘవేందర్, పంచాయతీ కార్యదర్శులు రాజబాబు, గిడెన్, శ్రీకాంత్‌రెడ్డి, అర్జున్ పాల్గొన్నారు.

రైతు భరోసాకు దరఖాస్తు చేసుకోవాలి

ధన్వాడ: రైతు భరోసా కోసం రైతులు వ్యవసాయశాఖ కార్యాలయంలో దరఖాస్తులు చేసుకోవాలని ఏఓ నవీన్‌కుమార్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇందులో దరఖాస్తు ఫారం, పట్టా పాస్ బుక్ ఆధార్‌కార్డు, బ్యాంక్ పాస్ బుక్ జిరాక్స్‌లను ఏఈఓలకు అందజేయాలన్నారు.

పాత పింఛన్‌ను వర్తింపచేయాలి



మక్తల్‌లో తహసీల్దార్ సతీష్‌కుమార్‌కు వినతిపత్రం అందజేస్తున్న ఉపాధ్యాయులు

మక్తల్: కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన ఏకీకృత పింఛన్ స్కీంను వ్యతిరేకిస్తూ సోమవారం పీఆర్‌టీయూ ఆధ్వర్యంలో ఉపాధ్యాయులు స్థానిక తహసీల్దార్ కార్యాలయం ఎదుట నిరసన తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా గౌరవ అధ్యక్షుడు తిరుపతి మాట్లాడారు.. ప్రభుత్వం మేనిఫెస్టోలో ప్రకటించిన విధంగా ఉద్యోగ, ఉపాధ్యాయులందరికీ పాత పింఛన్‌ను వర్తింపజేయాలని డిమాండ్ చేశారు. అనంతరం తహసీల్దార్ సతీష్‌కుమార్‌కు వినతి పత్రం అందజేశారు. తిరుపతి, బాబు, రమేష్, శ్వేత, మారుతి, చంద్రశేఖర్, రాంకిరణ్, వివేకానంద, బాలరాజు, అశోక్, వరుణ్‌కుమార్ పాల్గొన్నారు.

పీఆర్టీయూ నాయకుల వినతి..

మద్దూరు: మండలంలోని తహసీల్దార్ మహేష్‌గౌడ్‌కు పీఆర్‌టీయూ నాయకులు వినతి పత్రం అందజేసి మాట్లాడారు.. కార్యక్రమంలో నర్సింహారెడ్డి, సూర్యప్రకాష్, రాజునాయక్, బస్వంత్, నాగేందర్, తిరుపతిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కృష్ణాలో..

కృష్ణా: ప్రభుత్వం పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని కోరుతూ.. పీఆర్‌టీయూ టీఎస్ మండల శాఖ ఆధ్వర్యంలో తహసీల్దార్ వెంకటేష్‌కు వినతి పత్రం అందజేశారు. మండల అధ్యక్షుడు శేఖర్, శివరాజ్, అజయ్, రామకృష్ణా, అఖిల్, తాయప్ప, మోహన్ తదితరులు పాల్గొన్నారు.

తహసీల్దార్‌కు వినతి

ఊట్కూరు: పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని కోరుతూ.. పీఆర్టీయూ ఆధ్వర్యంలో తహసీల్దార్ రవికి వినతిపత్రం అందించారు. రాష్ట్ర మహిళా ఉపాధ్యక్షురాలు షభాసుల్తానా, నాయకులు నర్సింహారెడ్డి, ఫజల్, భాస్కర్, గురునాథ్, అబ్దుల్‌కలాం పాల్గొన్నారు.

కొత్తపల్లిలో..

కొత్తపల్లి: సీపీఎస్‌ను రద్దు చేయాలని ప్రభుత్వం ఉపాధ్యాయులు తహసీల్దార్ జయరాములుకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు.. ఇటీవల కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన యూనిఫైడ్ పెన్షన్ స్కీమ్‌ను చేర్చకుండా పాత పెన్షన్ స్కీంను అమలు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు లాజర్, శ్రీనివాస్, మండల శాఖ అధ్యక్షుడు శ్రీనివాస్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



ఊట్కూరులో ..



కృష్ణాలో

విద్యార్థులు ఉన్నత విద్యలో రాణించాలి



విద్యార్థినులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి



పుస్తకాలను పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే మహమ్మద్ మీర్‌జుల్ఫేకర్ అలీ

నర్వ: విద్యతోనే ఉజ్వల భవిష్యత్ ఉంటుందని, విద్యార్థులు పట్టుదలతో చదివి ఉన్నత విద్యలో రాణించాలని ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి అన్నారు. సోమవారం మండలంలోని కేజీబీవీని ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వంటగదిని సందర్శించి విద్యార్థినులకు వండుతున్న ఆహారపదార్థాలను ఆయన పరిశీలించారు. మోనూ ప్రకారం పౌష్టికాహారం అందిస్తున్నారా? అని విద్యార్థినులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం పదో తరగతి విద్యార్థినులకు బోధనలను పరిశీలించారు. విద్యార్థినిలకు సులభంగా అర్థమయ్యేలా పరీక్షలకు సన్నద్ధం చేసేందుకు రూపొందించిన ప్రత్యేక బుక్‌లెట్‌లను త్వరలో అందిస్తామన్నారు. ఈ సందర్భంగా కేజీబీవీ టీచర్లు రాంపూర్ గేట్ నుంచి నర్వకు వెళ్లేందుకు బస్సును ఉదయం, సాయంత్రం ఏర్పాటుచేయాలని ఎమ్మెల్యే దృష్టికి తీసుకొచ్చారు. దీంతో పేట డిపో మేనేజర్‌కు ఆయన ఫోన్‌లో మాట్లాడి బస్సు ఏర్పాటుపై వివరించారు. కార్యక్రమంలో ఎంపీడీఓ శ్రీనివాసులు, కేజీబీవీ ప్రిన్సిపాల్ శిరీష, వైస్ ప్రిన్సిపాల్ స్వాతి, నాయకులు శివంత్‌రెడ్డి, చెన్నయ్యసాగర్, కృష్ణారెడ్డి, శరణప్ప పాల్గొన్నారు.

విద్యార్థులు కష్టపడి చదువుకోవాలి

ఊట్కూరు: విద్యార్థులు కష్టపడి చదువుకొని ఉన్నత శిఖరాలను అందుకోవాలని చార్మినార్ ఎమ్మెల్యే ఎండీ మహమ్మద్ మీర్‌జుల్ఫేకర్‌అలీ అన్నారు. సోమవారం మండలంలోని ఏంఐఎం పార్టీ ఆధ్వర్యంలో పదోతరగతి విద్యార్థులకు పుస్తకాలను పంపిణీ చేశారు. జిల్లా కో ఆర్డినేటర్ జూవియర్‌దిల్ అలీజాబిరి, అబ్దుల్ రెహమాన్, ఇస్మాయిల్, మహమ్మద్‌పాషా, మహమ్మద్‌సఖి తదితరులు పాల్గొన్నారు.

కుట్టుమిషన్ శిక్షణ కేంద్రం ప్రారంభం



శిక్షణ శిబిరానికి హాజరైన మహిళలు

నారాయణపేట రూరల్: మండలంలోని కోటకొండలో సోమవారం మహిళలకు ఉచిత కుట్టు మిషన్ శిక్షణ కేంద్రం ప్రారంభించారు. స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా గ్రామీణ స్వయం ఉపాధి శిక్షణ సంస్థ ఆధ్వర్యంలో ఒకేరోజు దేశ వ్యాప్తంగా 153 చోట్ల ఎస్బీఐ చైర్మన్ శ్రీనివాసులు శెట్టి, కేంద్ర గ్రామీణ అభివృద్ధి మంత్రిత్వ శాఖ కార్యదర్శి శైలేష్ సింగ్ వర్చువల్‌గా ప్రారంభించారు. ఈ క్రమంలో నారాయణపేట మండలం కోటకొండ గ్రామం ఎంపికైంది. ఈ మేరకు మహిళలకు ఉమెన్స్ టైలర్ శిక్షణను సంస్థ డైరెక్టర్ జి శ్రీనివాస్, ఇండియన్ విజయ్ కుమార్ హాజరై పర్యవేక్షించారు. వారు మాట్లాడుతూ.. మహిళలు ప్రతి రంగంలో రాణించాలని సూచించారు. శిక్షణ సమయంలో ఉచిత భోజనం ఉంటుందన్నారు. కో ఆర్డినేటర్ చంద్రశేఖర్, శిక్షకులు శరన్ కుమార్, శివలక్ష్మి, మహిళలు పాల్గొన్నారు.

వాల్‌పోస్టర్ విడుదల



వాల్ పోస్టర్‌ను విడుదల చేస్తున్న నాయకులు

నారాయణ పేట ఎడ్యుకేషన్: వచ్చేనెల 4, 5వ తేదీలలో భద్రాచలంలోని బత్తుల నగర్‌లో జరిగే పీడీఎస్‌యూ రాష్ట్ర జనరల్ కౌన్సిల్‌ను జయప్రదం చేయాలని పీడీఎస్‌యూ జిల్లా అధ్యక్షుడు సాయికుమార్ అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని చిట్టెం నర్సిరెడ్డి మెమోరియల్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో పీడీఎస్‌యూ రాష్ట్ర కౌన్సిల్‌కు సంబంధించిన వాల్ పోస్టర్‌ను విడుదల చేశారు. వారు మాట్లాడుతూ.. రాష్ట్రంలో నెలకొన్న విద్యారంగ సమస్యలు, పరిరక్షణ, ఉద్యోగ, ఉపాధి అవకాశాల సాధనకు పీడీఎస్‌యూ రాజీలేని పోరాటాలు చేస్తుందని, వీటి పరిష్కారం కోసం నూతన ఒరవడితో ముందుకు సాగడానికి భద్రాచలంలో రాష్ట్ర జనరల్ కౌన్సిల్ నిర్వహిస్తున్నామన్నారు. కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు గౌస్, వెంకటేష్, సురేష్, మహిపాల్, గణేష్, అరుణ్, మహేశ్వరి, శ్రావణి పాల్గొన్నారు.

చట్టరీత్యా చర్యలు తీసుకోవాలి



ఏఎస్ఐ ఉస్మాన్‌కు ఫిర్యాదుచేస్తున్న భక్తులు

మద్దూరు: గణతంత్ర దినోత్సవం సందర్భంగా మండలంలోని బాలికల ఉన్నత పాఠశాలలో సరస్వతిదేవిని దూషించడంపై హిందూ సంఘాల ఆధ్వర్యంలో సోమవారం పాతబస్టాండ్ చౌరస్తాలో ధర్నా నిర్వహించారు. అంతకుముందు స్థానిక పోలీస్‌స్టేషన్‌లో హిందు దేవత సరస్వతి దేవిని దూషించిన విజయ్‌కుమార్, రాజేందర్, ముద్దిబాల్ రాజ్ తదితరులుపై చట్టరిత్యా చర్యలు తీసుకోవాలని ఏఎస్ఐ ఉస్మాన్‌కు ఫిర్యాదు చేశారు. నాయకులు వెంకటయ్య, మదన్, సాయిలు, రాజు, భరత్, కాశీ, హరీష్, గోవిందు, భీమేష్, శివమాలధారులు తదిరులు పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో బీరప్ప బండారు ఉత్సవం

ఆత్మకూర్: కురుమ, యాదవుల ఆరాధ్యదైవమైన బీరప్ప బండారు ఉత్సవాలు ఆత్మకూర్ పట్టణంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మక్తల్ శాసనసభ్యుడు డాక్టర్ వాకిటి శ్రీహరి, రాష్ట్ర మార్కెటింగ్ మాజీ చైర్మన్ దేవరి మల్లప్ప ఉత్సవాలకు హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఒకరిపై మరొకరు పసుపు చల్లుకుని స్వామివారికి మొక్కులు చెల్లించుకున్నారు. కార్యక్రమంలో నాయకులు రహ్మతుల్లా, పరమేష్, తులసీరాజ్ యాదవ్, కురుమలు పాల్గొన్నారు.

సీఐకి సన్మానం

జిల్లా ఉత్తమ సీఐగా అవార్డు దక్కించుకున్న ఆత్మకూర్ సీఐ శివకుమార్‌ను ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి పూలమాల, శాలువాతో ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో ఎస్ఐ నరేందర్, పోలీసు సిబ్బంది, నాయకులు పాల్గొన్నారు.

నిడ్జింతలో పశువైద్య శిబిరం

కొత్తపల్లి: మండల పరిధిలోని నిడ్జింతలో సోమవారం పశు వైద్యశిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పశు వైద్య అధికారి డాక్టర్ విశాల గర్భకోశ పరీక్షలు నిర్వహించారు. ఉచితంగా మందులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో డాక్టర్ సబిత, విశాల, వీఏ అరుణ, గోపాల మిత్ర సూపర్ వైజర్ విజయ్ పాల్గొన్నారు.

అమరచింత డాక్టర్‌కు బెస్ట్ రీసెర్చ్ అవార్డు



నిమ్స్ డైరెక్టర్ నుంచి అవార్డు అందుకున్న డాక్టర్ రమేష్

అమరచింత: పట్టణానికి చెందిన డాక్టర్ మంత్రి రమేష్ నిమ్స్ డైరెక్టర్ చేతుల మీదుగా బెస్ట్ రిసెర్చ్ అవార్డు అందుకున్నారు. హైదరాబాద్‌లోని నిమ్స్ ఆస్పత్రిలో కొన్నేళ్లుగా వైద్యుడిగా సేవలు అందిస్తున్న ఆయన ఇమ్యూనిటీ వ్యవస్థపై ప్రత్యేకంగా పరిశోధనలు చేయడంతో బెస్ట్ రిసెర్చ్ అవార్డుకు ఎంపికయ్యారు. పట్టణానికి చెందిన డాక్టర్ రమేష్‌కు అవార్డు రావడంపై పలువురు హర్షం వ్యక్తం చేస్తున్నారు. పట్టణానికి చెందిన రోగులు నిమ్స్‌లో చేరారనే సమాచారం తెలిసిస్తే వెంటనే వారి వద్దకు వెళ్లి మెరుగైన వైద్యం అందేలా చూస్తున్న డాక్టర్ రమేష్‌కు మరిన్ని అవార్డులు రావాలని ఆకాంక్షిస్తున్నారు.